# చిగురేసె మొగ్గేసె సొగసంతా పూత పూసె..

**చిత్రం: ఆలుమగలు (1977)**

**పాడినవారు: S.P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: T చలపతిరావు**

---

**పల్లవి:**

చిగురేసె మొగ్గేసె సొగసంతా పూత పూసె,

సెయ్యైనా వెయ్యావేమి? ఓ బాపూదొర సెయ్యైనా వెయ్యావేమి?

ఓ బాపుదొర, ఉయ్యాలలూపవేమి??

చిగురేసె మొగ్గేసె సొగసంతా పూత పూసె,

ఇవ్వాలని లేదా ఏమి? ఆ సొగసంతా ఇవ్వాలని లేదా ఏమి?

ఓ సిరిపాపా, ఎన్నాళ్ళు దాస్తావేమి??

**చరణం 1:**

ముట్టుకుంటే ఉలికిపడతావ్, పట్టుకుంటే జారిపోతావ్..

ముట్టుకుంటే ..ఉలికిపడతావ్, పట్టుకుంటే ..జారిపోతావ్..

నీ చూపుల్లో ఉంది సూదంటు రాయి, అది లాగుతుంటే ఒళ్ళంతా హాయి!!

చిగురేసె మొగ్గేసె సొగసంతా పూత పూసె,

సెయ్యైనా వెయ్యావేమి? ఓ బాపూదొర సెయ్యైనా వెయ్యావేమి?

ఓ బాపుదొర, ఉయ్యాలలూపవేమి??

## చరణం 2:

చేరుకుంటే ఊరుకుంటావ్, ఒల్లకుంటే గిల్లుతుంటావ్..

చేరుకుంటే.. ఊరుకుంటావ్, ఒల్లకుంటే .. గిల్లుతుంటావ్..

నీ చేతుల్లో ఉందీ, చెకుముకి రాయి,

అది రాసుకుంటే, చురుకైన హాయి!!

చిగురేసె మొగ్గేసె సొగసంతా పూత పూసె,

ఇవ్వాలని లేదా ఏమి? ఆ సొగసంతా ఇవ్వాలని లేదా ఏమి?

ఓ సిరిపాపా, ఎన్నాళ్ళు దాస్తావేమి??

## చరణం 3:

నిన్ను కట్టుకోవాలని మనసౌతది, చెయ్యి పట్టుకోవాలంటే గుబులౌతది

నిన్ను కట్టుకోవాలని మనసౌతది, చెయ్యి పట్టుకోవాలంటే గుబులౌతది..

గుబులెందుకింక గారాల చిలకా, ఎగిరెగిరి పోదాము నెలవంక దాకా!!

చిగురేసె మొగ్గేసె సొగసంతా పూత పూసె,

సెయ్యైనా వెయ్యావేమి? ఓ బాపూదొర సెయ్యైనా వెయ్యావేమి?

ఓ బాపుదొర, ఉయ్యాలలూపవేమి??

చిగురేసె మొగ్గేసె సొగసంతా పూత పూసె,

ఇవ్వాలని లేదా ఏమి? ఆ సొగసంతా ఇవ్వాలని లేదా ఏమి?

ఓ సిరిపాపా, ఎన్నాళ్ళు దాస్తావేమి??